## మృతుడి కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే భాస్కర్‌రావు పరామర్శ

వేములపల్లి, ఫిబ్రవరి 9 : మండలంలోని శెట్టిపాలెం గ్రామానికి చెందిన బండారి నారాయణరావు అనారోగ్యంతో శనివారం రాత్రి మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆదివారం గ్రామానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను ఓదార్చారు. ఆయన వెంట కట్టా మల్లేశ్ గౌడ్, కాత్రగడ్డ రాజగోపాల్‌రావు, యుగేందర్, హరిబాబు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.


మృతుడు చాంద్‌పాష కుటుంబానికి ఆర్థికసాయం అందిస్తున్న జూలకంటి రంగారెడ్డి

## చాంద్‌పాష కుటుంబానికి ఆర్థిక సాయం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 : పట్టణానికి చెందిన డీసీఎం డ్రైవర్ చాంద్‌పాష ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. దీంతో డీసీఎం యూనియన్ డ్రైవర్లు రూ.50వేలను సమీకరించి ఆదివారం మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి చేతుల మీదుగా చాంద్‌పాష కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు డబ్బికార్ మల్లేశ్, డీసీఎం యూనియన్ అధ్యక్షుడు నాగటి జోసఫ్‌మౌర్య, ఉపాధ్యక్షుడు కొరటికల్ రవి, కోశాధికారి దాస్యం అశోక్, ఉపాధ్యక్షుడు కొరటికల్ రవి, కోశాధికారి దాస్యం అశోక్, మోర్త వెంకన్న, జమ్ములమడుగు సైదులు, చింతమల్ల అనిల్, అశోక్ పాల్గొన్నారు.


గోవర్ధనాచారిని సన్మానిస్తున్న మిర్యాలగూడ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నాయకులు

## స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా గోవర్ధనాచారి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 : ఇటీవల జరిగిన స్వర్ణకార సంఘం ఎన్నికల్లో పట్టణానికి చెందిన ఇనుగుర్తి గోవర్ధనాచారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. మిర్యాలగూడ మండల విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా గోవర్ధనాచారి మాట్లాడుతూ సంఘం బలోపేతానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం మండలాధ్యక్షుడు శిరసనగండ్ల ఈశ్వరాచారి, గౌరవ అధ్యక్షుడు కాతోజు రామాచారి, ప్రధాన కార్యదర్శి తాడోజు శ్రీనివాసచారి, ఉపాధ్యక్షుడు శ్రీనివాసచారి, కోశాధికారి కొండోజు జనార్దనాచారి, దొంతోజు రామాచారి, ఉపేంద్రచారి, పిచ్చయ్య, ఏడుకొండలు, మట్టయ్య, పెద్దయ్యచారి, రమేశ్, నరేంద్రచారి, రవీంద్రచారి, యాదగిరి పాల్గొన్నారు.



పెద్దవూరలో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం : ఎస్‌ఎఫ్‌ఐ

పెద్దవూర, ఫిబ్రవరి 9 : రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఎస్‌ఎఫ్‌ఐ డివిజన్ అధ్యక్షుడు నల్లబెల్లి జగదీశ్, కార్యదర్శి కోరె రమేశ్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో వారి జీవితాలు అగమ్యగోచరంగా మారాయన్నారు. తెలంగాణకు ఎక్సైజ్ శాఖ మంత్రి ఉన్నాడు కానీ విద్యాశాఖ మంత్రి లేడని విమర్శించారు. ఈనెల 19, 20 తేదీల్లో నల్లగొండలో నిర్వహించే ఎస్‌ఎఫ్‌ఐ 45వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జటావత్ చరణ్, ఖమ్మంపాటి సాయికుమార్, వర్షిత్, అంజి, రమేశ్, శివ, నందిని, శృతి, అఖిల తదితరులు పాల్గొన్నారు.

### ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలి : నరేశ్

కట్టంగూర్ : కట్టంగూర్‌లో జరిగిన ఎస్‌ఎఫ్‌ఐ మండల మహాసభకు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా అధ్యక్షుడు ఆఖరపు నరేశ్ హాజరై మాట్లాడారు. ప్రభుత్వం స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందన్నారు. విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెడుతామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి కనీసం విద్యాశాఖ మంత్రి కేటాయించకపోవడం సిగ్గుచేటన్నారు. జూనియర్, డిగ్రీ కళాశాల విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ నెల 19,20 తేదీల్లో నల్లగొండలో నిర్వహించే జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో డివిజన్ కార్యదర్శి ముసుకు రవీందర్, యశ్వంత్, శ్రీనాథ్, జస్వంత్, సిద్దు, చంటి, సాయి తేజ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# నిధుల్లేక నిలిచిన సమీకృత మార్కెట్

- స్లాబ్ దశలోనే ఆగిపోయిన నిర్మాణాలు
- రూ.4.5కోట్లతో 108 దుకాణాలు



అసంపూర్తిగా నిలిచిపోయిన సమీకృత వ్యవసాయ మార్కెట్

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9: పట్టణ జనాభాతోపాటు వివిధ పనుల కోసం పలు ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలతో మిర్యాలగూడ నిత్యం రద్దీగా ఉంటుంది. అందుకు సరిపడా మార్కెట్ లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు కూరగాయలు, పండ్లు, మాంసం, చేపలు ఒకే చోట లభించేలా గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం విశాలమైన స్థలంలో 108 దుకాణాలకు సమీకృత మార్కెట్ నిర్మాణానికి రూ.4.5కోట్లు మంజూరు చేసింది. గత ప్రభుత్వ పాలనలోనే ఈ మార్కెట్‌కు స్లాబ్ నిర్మాణాలు పూర్తయ్యాయి. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడంతో పనులు నిలిచిపోయాయి.

### 15నెలలుగా నిధుల్లేవ్

పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపులో పబ్లిక్ హెల్త్ శాఖ ఆధ్వర్యంలో రూ.4.5కోట్లతో దుకాణ సముదాయాలకు గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నిర్మాణాలు ప్రారంభించింది. కాగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 15నెలలు కావొచ్చినా కూడా ఈ మార్కెట్‌కు నిధులు మంజూరు చేయకపోవడంతో నిర్మాణం అసంపూర్తిగానే నిలిచిపోయింది.

### 108 దుకాణాలు...

సమీకృత మార్కెట్‌లో 108 దుకాణాలు నిర్మిస్తున్నారు. ఇందులో 60 కూరగాయల దుకాణాలు, 18 పూలు, పండ్లుకు సంబంధించినవి, 20 దుకాణాలను మాంసాహార విక్రయాలకు కేటాయించనున్నారు. ప్రస్తుతం నేతాజీ కూరగాయల మార్కెట్‌లో కూరగాయలు, చికెన్, చేపల దుకాణాలు ఉండగా మాంసం విక్రయాలు రోడ్ల వెంట జరుపుతున్నారు. రైతు బజారులో మాంసం విక్రయాలకు ప్రత్యేకంగా దుకాణాలు కేటాయించినా వ్యాపారులు మందుకు రాకపోవడంతో నిరుపయోగంగా ఉన్నాయి. రైతుబజార్ పక్కనే చేపల విక్రయాలు జరుగుతాయి. సమీకృత మార్కెట్ నిర్మాణం పూర్తయితే అన్నీ ఒకే చోట లభించడంతోపాటు పార్కింగ్ సమస్య తీరనుంది.

### అన్ని ఒకేచోట దొరికితే మంచిది

పట్టణంలో ఆధునిక సౌకర్యాలతో సమీకృత మార్కెట్ నిర్మిస్తే సౌలభ్యంగా ఉంటుంది. కూరగాయలు, పండ్లు, పూలు, మటన్, చికెన్, గుడ్లు అన్ని ఒకేచోట లభించడం వల్ల ప్రజలకు సౌకర్యంగా ఉంటుంది. వాహనాలకు పార్కిం గ్ సౌకర్యం కూడా ఉంటుంది. నిర్మాణ పనులను పూర్తి చేసి అందుబాటులోకి తేవాలి.

- తిరందాసు విష్ణు, మిర్యాలగూడ

### నిధుల్లేక నిలిచిపోయాయి

పట్టణంలో మంజూరైన సమీకృత మార్కెట్‌కు నిధుల కొరత కారణంగానే పనులు నిలిచిపోయాయి. తిరిగి నిధులు మంజూరైతే మార్కెట్ నిర్మాణ పనులు పూర్తి చేస్తాం. పూర్తయితే పట్టణ ప్రజలకు కూడా సౌకర్యవంతంగా ఉంటుంది. ప్రభుత్వం నిధులు విడుదల చేయగానే పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

- సాయితేజ, ఏఈ, పబ్లిక్ హెల్త్

## కంటి వైద్య శిబిరం


కంటి ఆపరేషన్ చేయించుకున్న వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు, ఫిబ్రవరి 9 : సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నారు. గత నెలలో కంటి ఆపరేషన్ చేయించిన వారికి మరోసారి ఆదివారం మండల కేంద్రంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో వైద్య పరీక్షలు చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కంటి వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## చెర్వుగట్టు బ్రహ్మోత్సవాలు పరిపూర్ణం


చెర్వుగట్టులో స్వామివారిని ఊరేగిస్తున్న అర్చకులు, భక్తులు

నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 9 : చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు గ్రామోత్సవంతో ఆదివారం పరిపూర్ణమయ్యాయి. 6 రోజుల పాటు జరిగిన జాతర గజవాహన సేవతో ముగిసింది. పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను గజవాహనంపై చెర్వుగట్టు, ఎల్లారెడ్డి గూడెం గ్రామాల్లో ఊరేగించారు. ప్రధానార్చకుడు పోతులపాటి రామలింగేశ్వరశర్మ ఆధ్వర్యంలో గ్రామోత్సవం కనుల పండువగా సాగింది. ఈ కార్యక్రమంలో ఈఓ నవీన్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## యువత మత్తుకు దూరంగా ఉండాలి : ఎస్‌ఐ శ్రీనివాస్


విజేతలకు బహుమతులను అందిస్తున్న ఎస్‌ఐ శ్రీనివాస్

మర్రిగూడ, ఫిబ్రవరి 9 : యువత్ డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉంటూ సన్మార్గంలో నడుచుకోవాలని ఇబ్రహీంపట్నం ఎస్‌ఐ తుప్పరి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని వట్టిపల్లిలో నిర్వహించిన మండలస్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగియగా.. విజేతలకు ఆయన బహుమవుతు ప్రదానం చేశారు. ప్రథమ బహుమతి పొందిన యరగండ్లపల్లి జట్టుకు రూ.15,116, ద్వితీయ బహుమతి పొందిర వట్టిపల్లి జట్టుకు రూ.10,116ను ఎస్‌ఐ అందించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు కొడాల అల్వాల్ రెడ్డి, సల్వోజు భిక్షమాచారి, మాజీ సర్పంచ్ మారగోని వెంకటయ్య, ఆర్గనైజర్లు కొన్‌రెడ్డి గిరి, కొంపెల్లి నాగరాజు గౌడ్, గాదగోని శ్రీకాంత్, గణేశ్, బూరెల రవి పాల్గొన్నారు.


విజేతలకు బహుమతి అందిస్తున్న ఎస్‌ఐ ధర్మ

## విజేతలకు బహుమతి ప్రదానం

చిట్యాల, ఫిబ్రవరి 9 : మిషన్ పరివర్తన్–యువతేజం కార్యక్రమంలో భాగంగా ఇటీవల చిట్యాలలో నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీల్లో విజేతలకు ఎస్‌ఐ ఎన్.ధర్మ ఆదివారం రాత్రి నగదు బహుమతి అందించారు. మొదటి బహుమతి గెలుచుకున్న ఆరెగూడెం టీమ్‌కు రూ. 5వేలు, రెండో బహుమతి గెలుచుకున్న వెంకటాపురం టీమ్‌కు రూ. 2500, మూడో బహుమతి గెలుచుకున్న పెద్దకాపర్తి టీమ్‌కు రూ.1500 నగదు బహుమతులు దక్కాయి.


కృష్ణకాంత్‌కు జ్ఞాన సరోవర ఆధ్యాత్మిక పురస్కారం అందిస్తున్న బ్రహ్మకుమారి శకుంతల

## కృష్ణకాంత్‌నాయక్‌కు జ్ఞాన సరోవర ఆధ్యాత్మిక పురస్కారం

మిర్యాలగూడ, ఫిబ్రవరి 9 : పట్టణానికి చెందిన రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్‌నాయక్‌ను ఆదివారం జ్ఞాన సరోవర పురస్కారాన్ని బ్రహ్మకుమారి శకుంతల, పార్వతీ, బ్రహ్మకుమార్ పరమేశ్, శంకర్ అందించి సన్మానించారు. ఈ సందర్భంగా బ్రహ్మకుమారి శంకుతల మాట్లాడుతూ కృష్ణకాంత్ భవిష్యత్‌లో విద్యారంగంతో పాటు సామాజిక, ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. కార్యక్రమంలో బ్రహ్మకుమారీలు విజయ, భవాని పాల్గొన్నారు.

## గొల్ల కురుమల బ్యాంక్ ఖాతా ఫ్రీజ్‌ను ఎత్తేయాలి : బీఆర్‌ఎస్

మర్రిగూడ, ఫిబ్రవరి 9 : బీఆర్‌ఎస్ ప్రభుత్వ పాలనలో గొర్ల మంజూరు కోసం ఒక్కో యూనిట్‌కు రూ.1.58లక్షలను గొల్ల కురుమలు బ్యాంక్ ఖాతాలో జమ చేయగా ప్రస్తుత ప్రభుత్వం ఖాతాను ఫ్రీజ్ చేసిందని బీఆర్‌ఎస్ యువజన నాయకుడు బాలం వెంకటేశ్ అన్నారు. ఆదివారం ఆయన మండలకేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఖాతాలు ఫ్రీజ్ కావడం వల్ల సాధారణ లావాదేవీలు జరుపుకోవడానికి ఇబ్బందులు పడుతున్నట్లు పేర్కొన్నారు. ఫ్రీజ్‌ను ఎత్తేయాలని కోరుతూ ఇటీవల ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని కలిసి విన్నవించగా కలెక్టర్‌కు చెప్పి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అయినా ఇప్పటి వరకు సమస్య పరిష్కారం కాలేదని, ఫ్రీజ్‌ను ఎత్తేయాలని కోరారు.

## పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవం

రామగిరి, ఫిబ్రవరి 9 : పీఆర్టీయూ ఆవిర్భావ దినోత్సవాన్ని నల్గొండలోని ఆ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణి కుమార్ జెండాను ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పేరి వెంకట్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి జానారెడ్డి ఉన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

## కాంగ్రెస్ నేతలు ప్రచారానికి వస్తే నిరుద్యోగులు నిలదీయండి

- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్

నల్లగొండ రూరల్, ఫిబ్రవరి 9 : ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతలు ప్రచారానికి వస్తే నిరుద్యోగులు నిలదీయాలని అని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. జిల్లా బీజేపీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అనంతరం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి ఎమ్మెల్సీ అభ్యర్థులే లేరని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణన లెక్కలు తప్పుల తడకగా ఉందని, బీసీల లెక్క పెరగాలి కానీ ఎలా తగ్గిందని ప్రశ్నించారు. ముస్లిం, మైనార్టీల ఓట్లతో స్థానిక సంస్థల్లో గెలువాలని కాంగ్రెస్ కుట్ర చేస్తుందని, దీనిపై బీసీ సంఘాలు ఎందుకు మాట్లాడటం లేదని మండి పడ్డారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా హామీలు నెరవేర్చలేదన్నారు. సమావేశంలో ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తంరెడ్డి, ప్రేమెందర్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, సైదిరెడ్డి, బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి, వీరెళ్లి చంద్రశేఖర్, శ్రీహరి, పాలకూరి రవి పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి : బీఆర్‌ఎస్

చిట్యాల, ఫిబ్రవరి 9 : స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు రాచకొండ కిష్టయ్య పిలుపునిచ్చారు. మండలంలోని గుండ్రాంపల్లిలో బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బత్తుల నర్సింహ అధ్యక్షతన ఆదివారం జరిగిన పార్టీ గ్రామ శాఖ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి పార్టీ బలోపేతానికి ప్రయత్నించాలన్నారు. అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి ప్రతి ఒక్కరూ పార్టీ అభ్యర్థుల గెలుపునకు కృషి చేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎంపీటీసీ కోయగూర నర్సింహ, పార్టీ ప్రధాన కార్యర్శి బుస్సు వరప్రసాద్, రత్నం నర్సింహ, షేక్ మోసిన్, బీమిడి చిన్న వెంకట్‌రెడ్డి, కుంభం కిష్టయ్య, రాచకొండ అయిలయ్య, చెరుకుపల్లి సాయిలు, బొడిగె రవీందర్, ఎండీ వాజీద్, గోపగోని నర్సింహ తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్‌రెడ్డి బీసీలకు క్షమాపణ చెప్పాలి

- బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు వెంకటయ్య యాదవ్

మర్రిగూడ, ఫిబ్రవరి 9 : బీసీ కులగణన సర్వే పారదర్శకంగా జరుగలేదని బీఆర్‌ఎస్ మండల ఉపాధ్యక్షుడు మారగోని వెంకటయ్య యాదవ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్యూమరేటర్లు అందుబాటులో ఉన్నవాళ్లనే సర్వే చేశారని చాలా వరకు ఇండ్లను వదిలేసినట్లు పేర్కొన్నారు. కేవలం అగ్రకుల జనాభాను చూపించేందుకే సీఎం రేవంత్ సర్వేను వాడుకున్నట్లు ఆరోపణ చేశారు. బీసీల జనాభాను తగ్గించి అవమాన పర్చినందుకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బహుజన వర్గాలకు అన్యాయం చేయాలనే దుర్బుద్ధితోనే ప్రభుత్వం తప్పుడు సర్వే చేయించినట్లు తెలిపారు. బీసీలను రాజకీయంగా, సామాజికంగా అణగదొక్కేందుకు కాంగ్రెస్ పార్టీ సర్వేను అడ్డం పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వానికి దమ్ముంటే కులగణన లెక్కలను బహిర్గతం చేయాలని ప్రశ్నించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లు అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెపుతామని హెచ్చరించారు.


నిరసనలో పాల్గొన్న దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు

## దివ్యాంగులకు పింఛన్ పెంచాలి : వెంకటాచారి

చందంపేట(దేవరకొండ), ఫిబ్రవరి 9 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్‌ను పెంచాలని దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకుడు శ్రీరామదాసు వెంకటాచారి డిమాండ్ చేశారు. ఈ మేరకు దేవరకొండ పట్టణంలోని బస్టాండ్ సమీపంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన కార్యక్రమంలో ఆయన హాజరై మాట్లాడారు. ఇచ్చిన హామీ మేరకు సామాజిక పింఛన్లను రూ.4వేల నుంచి రూ.6వేలకు, అలాగే రూ.2వేల నుంచి రూ.4వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పడి 15 నెలలు కావస్తున్నా ఇంత వరకు పింఛన్ పెంపు విషయంలో స్పందించక పోవడం వారి అలసత్వాన్ని సూచిస్తుందని చెప్పారు. కార్యక్రమంలో వీహెచ్‌పీఎస్ నాయకులు కొద్దేటి సైదులు, రవీందర్‌నాయక్, రామేశ్వరి, కేశ నాయక్, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## స్పందించిన అధికారులు.. మురుగు తొలగింపు



ముకుందాపురంలో డ్రైనేజీల్లో మురుగు తొలగిస్తున్న సిబ్బంది

నిడమనూరు, ఫిబ్రవరి 9 : మండలంలోని ముకుందాపురంలో పంచాయతీ కార్యదర్శి నూనె వెంకట్రావ్ ఆధ్వర్యంలో మురుగు కాల్వల్లో పేరుకుపోయిన చెత్తను ఆదివారం తొలగించారు. గ్రామంలోని కాల్వల్లో మురుగు పేరుకుపోయి గ్రామస్తులు ఇబ్బందులకు గురవుతున్న తీరుపై సీపీఎం నాయకులు మల్లికంటి చంద్రశేఖర్ ఫిర్యాదు చేశారు. నమస్తే తెలంగాణలో ఈ కథనం ప్రచురితమవడంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి మురుగు కాల్వల్లో పూడికను తీయించారు.


సమావేశంలో మాట్లాడుతున్న బేడ బుడిగ జంగం రాష్ట్ర నాయకుడు ఆంజనేయులు

## ఎస్సీ - ఏ నుంచి మాల ఉపకులాలను తొలగించాలి : ఆంజనేయులు

నకిరేకల్, ఫిబ్రవరి 9 : అభివృద్ధి చెందిన మాల ఉపకులాలను ఎస్సీ ఏ గ్రూపు నుంచి తొలగించాలని, రిజర్వేషన్ 3 శాతానికి పెంచాలని బేడ బుడిగ జంఘం రాష్ట్ర నాయకుడు పర్వతం ఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం వారు విలేకరులతో మాట్లాడారు. ఎస్సీ ఏ గ్రూపులో ఉన్న కులాలు విద్యా, వైద్య పరంగా, ఆర్థికంగా, సామాజికంగా తీవ్ర అణచివేతకు గురై అత్యంత వెనుకబడినవి అని అన్నారు. ఎస్సీ–ఏ గ్రూప్‌నకు రిజర్వేషన్‌ను 3 శాతానికి పెంచాలన్నారు. ఇప్పటికీ పరీక్షలు జరిగి ఫలితాలు రావాల్సిన గ్రూప్ 1, 2 నియామకాల్లో ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఫలితాలు ప్రకటించాలని కోరారు. రాబోయే ఉద్యోగాల నోటిఫికేషన్లలో రోస్టర్ విధానాన్ని మళ్లీ మొదటి నుంచి ప్రారంభించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ - ఏ గ్రూప్‌నకు రూ.1000 కోట్లతో ప్రత్యేక ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి బేడ బుడిగ జంగం వ్యక్తిని చైర్మన్‌గా నియమించాలన్నారు. డిమాండ్లను నెరవేర్చకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా అంబేద్కర్ అభయహస్తం పథకం కింద ప్రతి కుటుంబానికి రూ.20 లక్షలతో స్వయం ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో నాయకులు చెలిమెండ్ల పద్మయ్య, శిరిశాల స్వామి, బానాల వెంకన్న, కడమంచి వెంకటయ్య, నిడిగొండ రామచంద్రు, వానరాశి నారాయణ, వానరాశి వెంకన్న, వానరాశి బొందయ్య పాల్గొన్నారు.


మర్రిగూడ : నాంపల్లి మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు


మునుగోడు జడ్పీహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మర్రిగూడ(నాంపల్లి), ఫిబ్రవరి 9 : నాంపల్లి మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలకు చెందిన 2011–12 బ్యాచ్ 10వ తరగతి పూర్వ విద్యార్థులు ఆదివారం ఆ పాఠశాల ఆవరణలో సమ్మేళనమయ్యారు. ఈ సందర్భంగా అప్పటి గురువులను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమణి శేఖర్, పచ్చిపాల నర్సింహ, రవి, గాదెపాక సైదులు, ఒంటెద్దు వెంకట్‌రెడ్డి, యాదయ్య, మోహన్, రమేశ్, పూర్వ విద్యార్థులు వెంకట్‌రెడ్డి, రవి, శ్రీను, కృష్ణ, లక్ష్మణ్, ధనమ్మ, లక్ష్మీప్రసన్న, వసంత, అఫ్రీన్, వైష్ణవి పాల్గొన్నారు.

మునుగోడు : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో 2005–06లో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అప్పటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆనందంగా గడిపారు.

గుర్రంపోడ్ : మండల కేంద్రంలోని జడ్పీహెచ్‌ఎస్‌లో 2004–2005లో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆదివారం పాఠశాల ఆవరణలో సమ్మేళనం నిర్వహించారు. 20 సంవత్సరాలకు కలుసుకోవడంతో అందరు ఆనందంగా గడిపారు. అప్పటి హెచ్‌ఎంలు సత్యనారాయణ రెడ్డి, మంచికంటి కృష్ణయ్య, ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి, రఘుపాల్‌రెడ్డి, వెంకటేశ్వర్ల గుప్తా, చామకూరి లింగారెడ్డి, కలీం, వద్దిరెడ్డి నర్సింహారెడ్డి, రావుల వెంకటనారాయణ గౌడ్‌ను సన్మానించారు. పాఠశాలకు రూ.20 వేల విలువైన పోడియంను అందించారు.

అదే విధంగా స్థానిక నవోదయ ఉన్నత పాఠశాలలో 2004–05 బ్యాచ్ విద్యార్థులు కూడా సమ్మేళనమయ్యారు. స్కూల్ కరెస్పాండెంట్ వద్దిరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వద్దిరెడ్డి నరసింహారెడ్డి, మధుసూదన్ రెడ్డి, పన్నాల గోపాల్, మల్లికార్జున్, వలిశెట్టి సత్యం, రావుల వెంకటనారాయణ, జ్యోతి, ఉమాదేవి, నేహ, స్వప్న, ఆనంద్, రాజారెడ్డి, మల్లేశ్, శ్రీనివాస్, జహంగీర్ పాల్గొన్నారు.


గుర్రంపోడు జడ్పీహెచ్‌ఎస్‌లో..


గుర్రంపోడ్ నవోదయ పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు